## 12

# కష్ట సమయములలో నమ్మకముగా ఉండుట

## (2 థెస్సలొనీకయులకు 1:1-12)

క్రైస్తవులుగా మీ మొదటి అనుభవమును ఒకసారి ఆలోచించండి. క్రైస్తవులముగా మన మొదటి కొన్ని గంటలలో మరియు దినాలలో బహుశ ఉద్రిక్త స్థితి, కృతజ్ఞత, మరియు సహోదరుల ప్రేమ మొదలగునవి ముఖ్యమైనవిగా ఉండవచ్చు. అవి నిజముగా ఆనందించదగిన ఆశీర్వాదములు, అంతేకాక మన నూతన జీవితములలో కొనసాగులాగున అవి బలమైన ప్రేరకములను అందించినవి.

బహుశ మనలో యితరులు మనలను ఎట్లు ఆదరించుదురో అని చింతించి యుండవచ్చు, మరియు కొందరు బహుశ తిరస్కారమును మరియు తిరుగుబాటును అనుభవించియుండవచ్చు. మనము ఈ ప్రతికూల ప్రబావములతోను మరియు అవి తెచ్చునటువంటి నిరుత్సాహమును సంభాళించుట నేర్చుకొనవలెను. అలాగే మరికొందరు మరికొందరు తమ్మును తాము క్రీస్తుకు లోపరచుకొనుటనుబట్టి అదే విధమైన ప్రత్యుత్తరమును ఎదుర్కొంటుంటారు.

“ఎక్కువ ఉపద్రవము,” “ఎక్కువ వ్యతిరేకత,” మరియు “శ్రమలు” మాసిదొనియాలోని థెస్సలొనీకాలో ఉన్న నూతన క్రైస్తవుల అనుభవాలలో భాగాలుగా ఉన్నాయి. ఎందుకు అలాగున్నది? ఎందుకనగా ఇప్పుడు వారు ఆ పట్టణములో ఉన్నవారికంటే ప్రత్యేకమైనవారు. ఇప్పుడు ఈ క్రైస్తవుల ఇళ్ళల్లో విగ్రహాలు లేవు. వారు ఇప్పుడు యిక ఎన్నడును వారి విగ్రహారాధికులైన యాజకుల సలహాలను ఎన్నటికి వినకుండయున్నారు. ఆలయపు బలియర్పణలలో మరియు దైవ సంబంధమైన ఉత్సవాలలో వారు యిక ఎన్నడును పాల్గొనుట లేదు. వారు యిరుగుపొరుగువారు, బహుశ వారి యొక్క బంధువులు వారితో బంధాలను తెగగొట్టుకొనుట, వారి యొక్క హక్కులను మరియు అవకాశములను తీసివేయుట, చివరికి వారి శరీరములను కొట్టుట ద్వారా కూడ వారి యొక్క ప్రారంభ విశ్వాసాన్ని నాశనము చేయ ప్రయత్నించుచుండిరి. ఈ నూతన క్రైస్తవుల స్వాతంత్ర్యములో సామాజికంగా వెలివేయుట – పరదేశీయులుగా, బానిసలుగా, అంటరానివారిగా వ్యవహరించబడుట చేర్చబడియున్నవి.

క్రైస్తవునిగా ఉన్నందుకు మీరెప్పుడైనా తిరస్కరించబడ్డారా? దేవుని మార్గములో జీవించడానికి ప్రయత్నించుటను బట్టి మీరెప్పుడైనా విడిచిపెట్టబడి, హేళనచేయబడి, దూషించబడ్డారా? ఈ విధానములో శ్రమపడుచున్నవారికి సహాయము చేయడానికి మీరెప్పుడైనా ప్రయత్నించారా? బహుశా మీరు క్రైస్తవుడగుటను గూర్చి ఆలోచించుచుండవచ్చు, కానీ మిమ్మును తిరస్కరిస్తారేమో అనే ఆలోచన మిమ్మును ఇబ్బంది పెట్టుచున్నది.

ఈ పరిస్థితులలో ఉన్న ప్రజలకు దేవుడు ప్రోత్సాహకరమైన సహాయమును అందించాడు? 2 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక వంటి లేఖ ద్వారా మీరు ప్రోత్సహించబడుదురు. యిక్కడ దేవుడు శ్రమనొందుచున్న క్రైస్తవులకు తన జ్ఞానమును పంపుచున్నాడు. దేవుడు పనిచేయు విధానమును గూర్చిన ఈ ముఖ్యమైన వాస్తవాలను గనుక మీరు నేర్చుకొనినట్టయితే, మీరు మీ పరిస్థితిలో ప్రోత్సహించబడుదురు మరియు బలపరచబడుదురు.

## దేవుడు నిన్ను తన బిడ్డగా భావిస్తున్నాడు (1:1-4)

దేవుడు తన బిడ్డలను విలువైనవారిగా భావిస్తూ, క్రైస్తవ స్వభావము యొక్క విలువను ప్రత్యేక పరచి చూపుచున్నాడు. ఎవరైతే తమ పొరుగువారి యొక్క దయను కోల్పోయియున్నారో వారు యిప్పుడు ప్రత్యర్థులుగా తలంచబడియున్నారు, అయితే, దేవుడు వారికి "కృపను" మరియు "సమాధానమును" యిచ్చాడు. పరలోకమందున్న వారి తండ్రి మరియు వారి రక్షకుడు వారి పరిస్థితిని ఎరిగినవారైయుండి వారి శ్రేయస్సును గూర్చి చింతించినవారైయున్నారు. వారు ఉపదేశకుల శుభవచనములైన ప్రేమ, మరియు చింతను ప్రతిబింబించారు.

బాధించబడిన ఆత్మలు దేవుని ప్రేమ మరియు వారికొరకైన శ్రద్ధను గూర్చి తెలుసుకొనవలెను. వారు వారి యొక్క సహోదరుల శుభవచనములలో మరలా మరలా ఈ క్రింది మాటలను తప్పక వినవలెను: "దేవుడు నిన్ను ప్రేమించుచున్నాడు, దేవుడు మిమ్మును అభినందించుచున్నాడు. దేవుడు మీ కొరకు మేలైనది కోరుకొనుచున్నాడు. దేవుడు మరియు ఆయన కుమారుడు తమ హృదయంలో ఆసక్తిని కలిగియున్నాడు" ఇదియే ప్రేమగలిగిన సహోదరి మరియు సహోదరులు బాధపడుచున్న మరియు శ్రమపడుచున్న పరిశుద్ధులను ప్రోత్సహించవలసిన విధానము. మనము యితరులకు సహకరించులాగున ప్రోత్సాహకరమైన మాటలు చెప్పవచ్చు. మనకొరకు కూడ మనము ఈ ఆలోచనలను తెలుసుకొనవలెను మరియు వినవలెను. దేవుడు *మిమ్మును* ప్రేమించుచున్నాడు!

అదేవిధముగా దేవుడు వారి యొక్క క్రైస్తవ స్వభావాన్ని విలువగా భావిస్తున్నాడని శ్రమపడుచున్నవారికి దృడపరచవలెను మరియు వారికి అట్టి విషయములో హామి యివ్వవలెను. ప్రేమ మరియు విశ్వాసము నిజముగా విలువైనవి, యివి ఆస్తులకంటే, చివరికి భౌతిక ప్రాణముకంటే కూడ చాలా విలువైనవి. ప్రేమ మరియు విశ్వాసములో ఎదుగుటయనేది శ్రమలను సహించును మరియు భక్తిహీనులవలన కలుగు దూషణను సహించును మరియు దురాచారమును మన్నించును. ప్రేమ మరియు విశ్వాసములనే ఈ లక్షణాలు ప్రతికూల వాతావరణములో కూడ దైవికముగా నిలిచియుండుటకు మనకు సహకరించును.

ప్రతి ప్రేమ కార్యములను, సహనమును, విశ్వాస్యతను దేవుడు ఎరిగి, అభినందించునని భాదింపబడిన తోటి క్రైస్తవులకు సహోదరులు తెలియజేయవలెను. వారి తోటి క్రైస్తవులముగా దేవుడు వారిని అభినందించినట్లు మనం అభినందించవలెను మరియు మనము మన అభినందనను వ్యక్తపరచవలెను. ఆ అభినందన ఈ రీతిగా ఉండవలెను: "మీ విశ్వాసము మరియు నమ్మకమునుబట్టి మేము మీకు కృతజ్ఞులమైయున్నాము. మీరు మాతోను మరియు యితరులతోను పంచుకొనిన ప్రేమ అభినందించదగినది. ఆయన మీ సమస్యలను ఎరుగును, మరియు మీరు తలంచువాటినన్నింటిని విలువైనవిగా ఆయన భావించును" అని చెప్పవలెను. శ్రమల కాలమందు సహనముతో ఉన్నవారిని ప్రోత్సహించి వారికి సహకరించినయెడల మనము దేవుని మనస్సును ప్రతిబింబించువారమగుదుము.

## మిమ్మును హింసించినవారిపై దేవుడు చర్య తీసుకొనును (1:5-10)

శ్రమలలో ఉన్నవారు మరియు హింసించబడుచున్నవారు తప్పక ఈ విధముగా అడిగి యుండవచ్చు: "ఎందుకు నీతిమంతుడు శ్రమపడుచున్నాడు మరియు అవిధేయుడు శ్రమపడుట లేదు?" ఇది ఖచ్చితముగా యోబుకు కూడ ఒక చిక్కుముడియైయుండవచ్చు

(యోబు 21:7-16). దావీదు కూడ అన్యాయమును అర్థము చేసుకొనడానికి చాలా కష్టపడ్డాడు (కీర్తనలు 73:16). నేటి క్రైస్తవులు కూడా దీనిని గూర్చి పోరాడుచున్నారు. అన్యాయము మనలను యితరులపై, చివరికి దేవునిపై కూడ కోపగించుకొనులాగున చేయును! కాబట్టి ఈ విషయమును జాగ్రత్తగా పరిశీలించుటయనేది చాలా ముఖ్యమైనది.

మనము ఈ సమస్యపై దేవుని దూరదృష్టిని అర్థముచేసుకొనుటకు ప్రయత్నించుచుండగా, 1 అధ్యాయములో వివరించబడిన రెండు సత్యాలతో మనకు నమ్మిక కల్పించబడును. దేవుడు హింసించువారిని శిక్షించును అని మనం నమ్మవచ్చును. ఆయన మనకు న్యాయమును అందించును. ఎవరైతే దేవుని మార్గమును అంగీకరించారో వారు శిక్షించబడెదరు. వీరిలో దేవుని ప్రజలను హింసించినవారు కూడ ఖచ్చితముగా చేర్చబడుదురు.

దేవుని న్యాయమైన తీర్పు మారుమనస్సు లేని క్రైస్తవులను హింసించు వారిపై కూడ పడును. వారు దేవుడు అందించు ఆత్మీయ మరియు భౌతికమైన ఆశీర్వాదములన్నంటినుండి త్రోసివేయబడుదురు. వారిని ప్రత్యేకపరచుటకును మరియు శిక్షించుటకును, దేవునికి అధికారము కలదు. వారు ఆయనను వ్యతిరేకించుటకు ఎన్నుకొన్నారు, మరియు వారు దేవుని ఆశీర్వాదములలో ఒక్కదానిని కూడ పొందలేనివారుగా నిత్యము నిలిచియుందురు. ఇదియే వారు కోరుకొన్నది, ఏకైక రక్షకుడైన యేసును తిరస్కరించుట ద్వారా (అపొస్తలుల కార్యములు 4:12), వారు రక్షణను తిరస్కరించిరి. కాబట్టి, క్షమాపణ కోరుకొనుటకు బధులు వారు దేవునినుండి మరియు దేవుని ఆశీర్వాదములనుండి అన్యాక్రాంతం చేయబడుటను కోరుకొన్నారు.

రెండవది, దుఃఖపడినవారికిని, శ్రమనొందినవారికిని దేవుడు విశ్రాంతిని ఇచ్చునని మనకు హామీ చేయబడెను. హింసించువారికి శిక్ష అనివార్యమైనట్టే అవమానము నొందివారికి విశ్రాంతి అనివార్యం. దేవుడు తన పిల్లలను హింసించువారిని తన యొక్క ఆశీర్వాదములనుండి త్రోసివేయుటకు అధికారము కలిగియుండెను. అలాగే తన పిల్లలను శాశ్వతముగా ఆశీర్వదించే అధికారమును కలిగియున్నాడు. ఆయనయందు నమ్మికయుంచినవారు - పాపము దాని ఫలితములనుండి నిత్యత్వమునకు కాపాడిన - ఆయన మహా శక్తిని నిత్యత్వమునకు సమీపించెదరు. యిప్పటినుండి నిరంతరము ఆయన యొక్క ఆదరణ, మరియు ఆయన యొక్క కాపుదలలోనికి ప్రవేశించుదురు! యేసు క్రీస్తు యెడల ఉన్న విశ్వాసమును బట్టి దూషించబడినవారికి ఎంత అద్భుతమైన ఉపశమనం!

### దేవుడు తన సేవకొరకు మిమ్మును సిద్ధపరచును (1:11, 12)

హింసించబడిన పరిశుద్ధులు దేవుని సహాయముతో తమ జీవితములను సఫలము చేసుకొందురు మరియు తృప్తి చెందుదురు. దేవుని పక్షమున లెక్కించబడి యుండుట ఒక గొప్ప అవకాశము. ఆయన పక్షమున నిలిచి ఉండునట్లుగా దేవుడు మనకు సహకరించును! ఆయనను సేవించుటకు మరియు మన దైనందిక జీవితాలలో మంచితనమును అలాగే నమ్మకమును ప్రదర్శించడానికి అవసరమైనవాటినన్నింటిని దేవుడు మనకు సమకూర్చును. క్రైస్తవులు శక్తిగలవారు - దేవుని శక్తిని కలిగియుండిరి! హింసించబడినవారును మరియు శ్రమనొందిన పరశుద్ధులు తమ దైనందిక జీవితాలలో ఆ శక్తిని ప్రదర్శంచుటకు దేవుడు వారికి సహకరించును.

మనము దేవుని సేవకులము కాట్టి మనము రక్షించబడినవారమని అనుకొనవద్దు; మనము రక్షించబడ్డాము కాబట్టి మనము సేవకులమై ఉన్నాము. మనమాయన కృపకును మరియు కృప అనుగ్రహించిన ఆశీర్వాదములకును కృతజ్ఞులమైయున్నాము. మనమిప్పుడు ఆయన యొక్క పనిని మన జీవితాలలో ప్రతిబింబించడానికి దేవునిచే ఆయన యొక్క మార్గములో ఉపయోగించబడటానికి సిద్ధముగా యున్నాము. పౌలు ఎఫెసీయులకు ఈ విధముగా జ్ఞాపకము చేసాడు, "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. ఇది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు. మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసునందు సృష్టింపబడనవారమై ఆయన చేసిన పనియైయున్నాము" (ఎఫెసీయులకు 2:8-10). ఎందుకనగా ఇది ఈ విధముగా ఉన్నది, "మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి" (మత్తయి 5:16).

వీటన్నిటివలన వచ్చు ప్రతిఫలమేమి? ప్రజలు మనలో యేసును చూచెదరు. దేవుడెట్లు ప్రవర్తించునో వారు చూచెదరు. మరియు క్రైస్తవులు దైవికమైన జీవితములను జీవిస్తూ శ్రమలను సహించుట చూచినప్పుడు, వారు కూడ క్రీస్తునందు అదే విధముగా ప్రవర్తించెదరు. ఇది యేసుకు మహిమగాను మరియు ఘనతగానుండును.

**ముగింపు**

క్రైస్తవ జీవితము మార్చివేయబడునటువంటి జీవితము! సాతానును సేవించు ఒక వ్యక్తి విధేయతతో, దేవునివైపు తిరుగునో అతడు క్షమించబడును. యేసు రాకడ ఒక గొప్ప మార్పును తెచ్చును. సుఖముగా నుండినవారు శ్రమనొందుదురు, బాధింపబడినవారు ఆదరింపబడుదురు. ఎవరైతే దేవుని పక్షముననున్నారో వారు నిజముగా విలువైన జీవితము జీవించినవారిగా చూపించబడుదురు.

శ్రమనొందుచున్న పరిశుద్ధులకు ఎంత గొప్ప సందేశమో! క్రీస్తును అనుసరిస్తున్నందుకు మీరు అవమానమునొందినప్పుడు, అది గొప్ప ఘనతయని గుర్తుంచుకొనండి. అది విజయ చిహ్నం కంటె, మరియు పలక కంటె, బిరుదులు మరియు ఘనమైన పేర్లకంటెను మరియు మన పేర్లు అచ్చువేయబడి కాంతుల మధ్య ఉన్నదానికంటే కూడ గొప్పది. విశ్వానికి **ప్రభువైన** వాని ఘనతను మరియు మహిమను పంచుకొనుచున్నాము.

మేలైనది చేసినప్పటికి కూడ మీరు శ్రమపడినప్పుడు దేవుడు మీకు ఆదరణ దయచేయును. అన్యాయముగా శ్రమపడుచున్న వారికి సహాయము చేయునప్పుడు మీరు ఈ ఆదరణ వారితో కూడ పంచుకొనవచ్చును. నిత్యత్వములో మీరు ఘనమైన జీవితమును కలిగియుందురని ఎరిగినవారైయుండి యిప్పుడు ప్రతీకూలమైన పరిస్థితులలోకూడ మీరు ఉపయోగకరమైన జీవితమును జీవించవచ్చు!